
## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బిజెపినాయకులు

**మేడ్చల్, ఆగస్టు 23. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట మున్సిపల్ నూతన కమీషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన స్వామి నాయక్‌ను మున్సిపల్ బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి మున్సిపల్ పరిధిలోని పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు శ్రీశేలం యాదవ్ ఆధ్వర్యంలో కమిషనర్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్, మాజీ సర్పంచ్ పోచయ్య, నాయకులు శ్రీనివాస్, పుష్పారెడ్డి, సత్యనారాయణ, దేవేందర్ రెడ్డి, బాలకృష్ణ ముదిరాజ్, హరిబాబురెడ్డి, గోపి నాయక్, బాలకృష్ణ, అంజనేయులు, మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

**శామీర్‌పేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని పొన్నాల్ గ్రామానికి చెందిన బత్తిని వరమ్మకు వైద్య చికిత్సల కోసం ప్రభుత్వం నుంచి సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం 60వేల రూపాయలు మంజూరు కావటంతో ఆ చెక్కును మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ బాధిత కుటుంబానికి అందజేశారు. శనివారం మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని పొన్నాల్ గ్రామానికి చెందిన బత్తిని వరమ్మకు సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం చెక్కు రావటంతో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పలువురు నాయకులతో కలిసి నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల్ గ్రామ మాజీ ఉపసర్పంచు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ గడ్డం రమేశ్, కాంగ్రెస్ నాయకులు బత్తిని నర్సింగ్‌రావుగౌడ్, గడ్డం శ్రీనివాస్, బత్తిని పాండుగౌడ్, మేడబోయిన శ్రీనివాస్, పాల్గొన్నారు.





## విడవని విషజ్వరాలు, రోగాలతో
## ఆసుపత్రులు కిటకిట

**(నందిగామ ఆగస్టు 23 ప్రభాతవార్త):**
పల్లెల్లో జ్వరాలు విజృంభిస్తూ ప్రజలు మంచాన పడుతున్న పట్టించుకునే నాధులే కరువయ్యారని గ్రామీణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు నివారణకు ప్రభుత్వ యంత్రాంగం సరైన చర్యలు తీసుకోక పోవడంతో చాలా గ్రామాలలో చిన్న, పెద్ద తేడా లేకుండా టైఫాయిడ్, మలేరియా ఇతర విష జ్వరాల బారినపడి ఆసుపత్రిలో చుట్టూ తిరుగుతున్నారు.పల్లెల్లో పాలకవర్గం లేకపోవడంతో పరిశుభ్రత లోటు కొట్టుచ్చినట్లు కనిపిస్తుంది. నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పృథ్వీ ఏ స్టేట్లో దుర్గంధపు మడుగు ఈగలకు, దోమలకు నివాస యోగ్యంగా మురికి కూపన్ లా మారింది. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఖాళీ ప్రదేశాల్లో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయి. వీటి నివారణకు కనీసం నెలలో రెండు పర్యాయాలైన ఫాగింగ్ చేయాలి. ఈ ప్రక్రియ కొన్ని పంచాయతీలోనే కనిపిస్తుంది. సగానికి పైగా గ్రామాలలో ఫాగింగ్ యంత్రాలు చెడిపోయి మూల పడ్డాయి. పంచాయతీలకు ప్రత్యేక నిధులు లేక కార్యదర్శులు తమ సొంత డబ్బులతో గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల దోమల బెడద ఎక్కువై విష జ్వరాలు డెంగీ, గొంతు, ఒళ్ళు నొప్పుల బారినపడి ఆసుపత్రిలో పోరావడంతో ఎక్కడ చూసినా ఆసుపత్రిలో రోగులు కిటకిటలాడుతున్నారు.డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధకరించాలిపారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పృథ్వీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకనే ఇళ్ల నుండి వచ్చే మురుగునీరు నిలిచి మురికి కూపన్ల దాపురించిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనవాసాల మధ్య మురుగునీరు నిలిచిపోవడంతో వచ్చిపోయేవారికి దుర్గంధపూరితమైన వాసనతో కంపు కొడుతున్న ఇవ్వరు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు విచారం వెలిబుచ్చారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం కందిరీగల్లా తిరిగిన మాజీ ప్రజా ప్రతినిధులు ఇటువైపు కన్నెత్తి కూడ చూడడం లేదని గోడు వెల్లబోసుకుంటున్నారు. కరెంటు బిల్లులు, ఇంటి టాక్సులు వసూలు చేయడంలో చూపిన శ్రద్ధ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రత్యేక నిధులు కేటాయించాలి.. గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల కోసం పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కార్యదర్శులు కోరుతున్నారు. గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చిన కార్యదర్శుల జేబులు ఖాళీ అయ్యే పరిస్థితి దాపురించినని అధికారులు మదన పడుతున్నారు. కాంగ్రెస్ సర్కార్ సత్వరమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే గ్రామాలు మరింత అద్వానంగా మారే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి, సిఐ రఘురాం



సమావేశంలో మాట్లాడుతున్న్ సిఐ రాఘురాం, పక్కన ఎస్సై సున్నం రాఘవేందర్,

**ధారూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త;** వినాయక చవితి, మిలాద్ ఉన్నబి, పండుగలను ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ధారూర్ సిఐ రాఘురాం అన్నారు. శనివారం నాడు ధారూర్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై సున్నం రాఘవేందర్ అధ్వర్యంలో శాంతి సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. గణేష్ మండపాల నిర్వహణకు పోలీసు స్టేషన్‌లో ఇంటిమేషన్ తప్పని సరిగా ఇవ్వాలని వారు సూచించారు. ఆన్‌లైన్‌లో పూర్తి వివరాలను నమోదు చేసి పోలీసు స్టేషన్‌లో అందజేయాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలలో నిబంధనలు తప్పక పాటించాలన్నారు. నిమజ్జన ఊరేగింపులో డిజేలకు అనుమతులు లేవని అందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఇటీవల జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే డయాల్ 100, లేదా 8712670032, నెంబర్‌కు వెంటనే సమాచారం ఇవ్వాలని వారు పేర్కొన్నారు, నాయకులు గ్రామ పెద్దలు పాల్గోన్నారు.



## సిపిఎస్ ను రద్దు చేయాలి..
## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డిమాండ్

**శంకర్ పల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నేతలు పిలుపునిచ్చారు. శంకర్ పల్లి మండలంలో శనివారం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘంఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగయ్య, శ్రీనుమాట్లాడుతూ సిపిఎస్‌రద్దుచేసి ఓపి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలన్నీ నెరవేర్తాయని ఎన్నో కలలు కన్నాము, కానీ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే ఉద్యోగ ఉపాధ్యాయ ఆశలు అడియాసలు చేస్తూ ఆగస్టు 23న 2014 రోజున ఒక చీకటి జీవో నెంబర్ 28 తీసుకొని రావడం జరిగిందన్నారు. ఈ నిర్ణయం తీసుకోవడం అత్యంత దురదృష్టకరం .2023 డిసెంబర్లో జరిగినఎన్నికల సమయంలో తమరు మేనిఫెస్టోలో ద్వారా అధికారంలోకి వచ్చిన 100 రోజులలో లోపు సిపిఎస్ రద్దు చేసి చేస్తామని తెలియజేశారన్నారు. నందు, వెంకటేష్, భాగ్యలక్ష్మి ్మ, సంధ్య, రాజేందర్, బసవరాజ్, హరిశంకర్, భక్తప్ప, కృష్ణయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం ఆదేశాలతో కదిలిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం



### తుక్కుగూడలో ప్రభుత్వ భూమి స్వాధీనం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్. ఆగస్టు 23 ప్రబాతవార్త :** తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ, సీలింగ్, లావాణి భూములను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలతో జిల్లా యంత్రాంగం ఒక్కసారిగా ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవడానికి భారీ పోలీసుల బందోబస్తు మధ్యన రంగంలోకి దిగారు.శనివారం జిల్లా పరిధిలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంకల్ రెవెన్యూ పరిధిలోని భారీగా నిర్మాణంలో ఉన్న వర్టెక్స్ వర్మ కంపెనీ ఆదీనంలో 20 ఎకరాల ప్రభుత్వ భూములను పోలీసుల బందోబస్తు మద్యన సర్వే చేసి హద్దు రాళ్లను ఏర్పాటు చేశారు. మహేశ్వరం ఆర్డీవో,ఎమ్మార్వో, మున్సిపల్, హెచ్ఎండీఏ అదికారులు సమన్వయంతో రంగంలోకి దిగి ఇట్టి భూములపై సమగ్ర సర్వే చేసి ఆదీనంలోకి తీసుకుంటున్నారు. అయితే గత 1982లో నాడు తుక్కుగూడ గ్రామానికి చెందిన ఆరుమంది ఎస్సీలు(మాల). ముగ్గురు బీసీలు(గౌడ్), ఒకరు ముస్లీం, ఒకరు కరుణం 11 మందికి 24ఎకరాల 31 గుంటను ఆనాడు సీలింగ్ పట్టాను పంపీణీ చేయడం జరిగింది. సర్వేనెంబర్ 70,71,73,85,6,194లో ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున ఆనాడు పట్టాలిచ్చి పంపిణీ చేయడం జరిగింది. ఈ భూములు వర్టెక్స్ వర్మ కంపెనీ పేరుతో ఉన్న వ్యక్తులకు గతంలో 2018లో క్రయవిక్రయాలు(అమ్మకాలు) చేశారనే ఆరోపణలతో గత కొంతకాలంగా ఈ భూములపై సోషల్ మీడియా, కొన్ని దినపత్రికల్లో ఆరోపణలు, విమర్శలు రావడంతో ఆ కంపెనీ ఈ రైతులకు తిరిగి భూములు అప్పగించినట్లు చెబుతున్నప్పటికి ఈ భూములపై కొత్త వివాదం నెలకొంది.ఈ 24ఎకరాల భూముల్లో కొత్తగా కొంతమంది రాజకీయ నాయకులు తమకు భూ రికార్డులున్నాయని ఆ భూములపైకి వెళ్లడం, ఫ్రీకాస్టులు వేసుకోవడంతో ఈ భూములపై కొత్త వివాదానికి దారితీసింది. ఈ భూములు మావంటూ రైతులు, మరోపక్క కొంతమంది రాజకీయ నాయకులు మావే అంటూ తమకు రికార్డులున్నాయని ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటు ఉండడం, వర్టెక్స్ వర్మ కంపెనీ యాజమాన్యం మాత్రం తమ ఆదీనంలో ప్రభుత్వ భూములు లేవంటుండగా విమర్శలు జరుగుతుండగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కోట్లాది రూపాయలు చేసే ఈ భూములపై గత 20 రోజుల క్రితం సోషల్‌మీడియా, ఇతర దిన పత్రికల్లో కథనాలు రావడంతో స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయం నుండి నేరుగా జిల్లా కలెక్టర్, ఆర్డీవోకు ఆదేశాలిస్తూ ఈ భూములను తక్షణమే ఆదీనంలోకి తీసుకోవాలని ఆదేశించడంతో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం శనివారం రంగంలోకి దిగడం, పోలీసులు, రెవెన్యూ అధికారులకు, రాజకీయ నాయకులకు మాటమాట పెరగడంతో ఘర్షణ వాతావరణానికి దారితీసింది. ఇది ఇలా ఉండగా ఈ భూములపై గత బీఆర్ఎస్ హయాంలోనే స్థానిక మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి వివాదస్పదంగా మారుతున్న ఈ సీలింగ్ భూములను తక్షణమే స్వాదీనం చేసుకోవాలని తన సిబ్బందితో స్థానిక ఆర్డీవో, డీసీపీ, విజిలెన్స్, హెచ్ఎండీఏ, హైడ్రా అధికారులకు ఫిర్యాదులు చేసిన ధృవపత్రాలను సైతం బహిర్గతం చేశారు. అయితే కేఎల్ఆర్ పిర్యాదులపై నాటి ప్రభుత్వంలోని అధికారులు గాని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేస్తున్న అదికారులు కూడా ఈ భూములపై సమగ్ర విచారణ చేయడం కానీ, స్వాదీనం చేసుకోకపోవడంతో రెండు,మూడు సంవత్సరాలుగా ఈ భూములు వివాదస్పదంగా మారడం, సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో కథనాలు రావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయాన అదికారులను ఆదేశించినట్లు సమాచారం.



# అవక తవకలకు పాల్పడితే కఠిన చర్యలు

### అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త:**
మీసేవ కేంద్రాల నిర్వహకులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ హెచ్చరించారు.శనివారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో మీసేవ కేంద్రాల నిర్వహణ,వివిధ సేవలకు నిర్ధారించిన రుసుము తదితర అంశాలపై మీసేవనిర్వహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మాట్లాడుతూ మీసేవ కేంద్రాల్లో రసీదుపై చూపబడిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు ప్రజల నుండి ఫిరాద్యదులు వస్తున్నాయని,నిర్వహకులు అలాంటి వాటికి పాల్పడితే మీసేవ కేంద్రం గుర్తింపును రద్దు చేయడం జరుగుతుందన్నారు.మీసేవ కేంద్రాలు వ్యాపార పరంగా కాకుండా సేవా దృక్ఫథంతో పనిచేయాలని ఆయన తెలిపారు.మీసేవ కేంద్రాలను ప్రభుత్వ సెలవుల్లో కాకుండా పని దినాల్లో తప్పనిసరిగాసమయానుసారంగా ప్రజలకు. రైతులకు అందుబాటులో ఉండాలని మీసేవ నిర్వహకులకు ఆయన సూచించారు .ప్రభుత్వం సూచించిన సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కులము,ఆదాయ దృవీకరణపత్రాలతో పాటు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్,రేషన్‌కార్డు,అన్‌లైన్ చెల్లింపులు తదితర అంశాలకు సంభందించి ప్రభుత్వం సూచించిన రుసుమును మాత్రమే వసూలు చేయాలని ఆయన తెలిపారు.నిర్ధారించిన రుసుము కంటే అధిక రుసుము చెల్లికూడదు అనే బోర్డులు కూడా ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు.మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజలతో తప్పుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా ఉంటూ వారికి సేవలు అందించాలని ఆయన తెలిపారు.మీసేవ కేంద్రాలు అనుమతి పొందిన ప్రాంతాల్లోనే నిర్వహించాలని,వేరే ప్రాంతానికి మార్చే క్రమంలో ముందుగా జిల్లా యంత్రాంగం నుండి అనుమతి పొందాలని ఆయన సూచించారు.మీసేవ అపరేటర్ లాగిన్‌ను అనుమతి పొందిన వ్యక్తి మాత్రమే బాధ్యులని,ఇట్టి విషయంలో ఏదేని లోపం జరిగితే అపరాధ రుసుముతో పాటు మీసేవ కేంద్రాన్ని నిలిపివేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.మీసేవ ఆధార్ కేంద్రాల వద్ద ప్రజలకు స్పష్టంటా కనిపించే విధంగా రుసుము పట్టికల ఫ్లెక్సీలను ప్రదర్శింప జేయాలని నిర్వహకులకు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ఆదేశించారు.ఆధార్ కార్డులో ఏవైనా మార్పులు చేర్పులు చేసుకోవాలంటే ప్రజలకు అర్ధమయ్యే విధంగా మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అనే భరోసా కల్పించాలని ఆయన సూచించారు .అదేవిధంగా క్రింద స్దాయిలో మార్పులు చేర్పులకు సాధ్యం కాకుంటే ప్రదాన కార్యాలయం చిరునామాను సూచించాలని ఆయన తెలిపారు.మీసేవ నిర్వహకులు రసీదుపై చూపబడిన రుసుము కంటే అధికంగా అడిగినట్లయితే ఏదేని పరిష్కారం కోసం 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా అదనపుకలెక్టర్‌లింగ్యానాయక్ ప్రజలకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో ఈ జిల్లా మేనేజర్ మహమూద్ పాల్గొన్నారు.



## బస్తీ దవాఖానాలో ..
### నాల్గవ తరగతి ఉద్యోగ అవకాశాలు
### జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.ఉమాగౌరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
జిల్లాలోని బస్తీదావాఖానాల్లో నాలుగ తరగతి ఉద్యోగుల భర్తీ కోసం ఈ నెల 25, 26, 28తేదీలలోధరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందనిమేడ్చల్ జిల్లా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఉమాగౌరి పేర్కొన్నారు. జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో పిఎం-ఎబిహెచ్ఐఎం పథకం కింద వివిధ పోస్టుల కోసం ధరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. మొత్తం 6సపోర్టింగ్ స్టాఫ్ పోస్టులు (ఔట్‌సోర్సింగ్ పద్దతిలో) భర్తీ చేయనున్నట్లు, అర్హతకలిగినస్థానిక అభ్యర్థులు (మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన వారు) మాత్రమే ధరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. అర్హతలు కనీసం పదవత రగతిపాస్, వేతనం నెలకు 15,600 రూపాయలు ఉంటుందని డిఎం అండ్ హెచ్ ఓడాక్టం ఉమాగౌరి పేర్కొన్నారు. దర ఖాస్తులు వెబ్‌సైట్ నుంచి ఫామ్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఆయా తేదీల్లో ధరఖాస్తులు ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కలెక్టరేట్‌లోని డిఎంఅండ్ వాచ్ఓ కార్యా లయంలో సమర్పించాలని ఆమె తెలిపారు. ధరఖాస్తుతో పాటు అవసరమైన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, 500రూపాయల డిఎంఅండ్ వాచ్ఓపేరున డిమాండ్‌డ్రాఫ్ట్ సమర్పించా ల్సి ఉంటుందని అన్నారు. ఆసక్తి ఉన్న వారు ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు.

## పార్టీ కార్యాలయం ప్రారంభం

**మేడ్చల్, ఆగస్టు 23. ప్రభాతవార్త ః** మేడ్చల్ జిల్లాలోకాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా జిల్లా పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవం నేడు ఉదయం 10 గంటలకు మేడ్చల్ పట్టణంలోని జాతీయరహదారిపక్కన సబ్‌రిజిస్ట్రార్ కారా ్యలయం సమీపంలో జరగనుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవప ారాల ఇంఛార్జ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌లతో పాటు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కూడా విచ్చేస్తున్నట్లు హరివర్ధన్‌రెడ్డి వెల్ల డించారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి మేడ్చల్‌లోసొంత కార్యాలయం లేకపోవడంతో పార్టీ కార్యకలాపాలకు ఇబ్బందు లు ఎదిరయ్యాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ, మేడ్చల్‌లో మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన .మేడ్చల్ ఉమ్మడి మండలంలోని గౌడవల్లి గ్రామస్థుడైన హరివర్ధన్ రెడ్డి, తన సొంత నిధులతో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం విశేషం. భవిష్యత్తులో
మేడ్చల్ మండల కేంద్రంలో పార్టీ కార్యక్రమాలకు ఈ కార్యాలయం కేంద్ర బిందువుగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని హరివర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యాలయం ద్వారా పార్టీ మరింత ముందుకు సాగి, ప్రజలకు మెరుగైన సేవలందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# వినాయక ఉత్సవాలు
# పూర్తి అయ్యేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి
### ఏర్పాట్ల కోసం సందర్శించిన కలెక్టర్

**శామీర్‌పేట, ఆగస్టు 23, ప్రభాతవార్త**
వినాయకఉత్సవాలు,నిమజ్జన కార్య క్రమాలు పూర్తి జరిగే వరకు సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో ఉండి ఎలాంటి ప్రజలకు, నిర్వాహకులకు, భక్తులకు అసౌకర్యం కలుగకుండ చెరువు వద్ద అధికారులు పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం శామీర్‌పేట పెద్ద చెరువును వినాయకుల ఉత్సవాలలో భాగంగ నిమజ్జనం ఏర్పాట్ల కోసం సందర్శించి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.
ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి, పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ గతంలో జరిగిన నిమజ్జన కార్యక్రమంలో ఎదురైన సమస్యలను అధిగమిస్తూ ఈ సారి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెరువు పరిసరాలలో నీటి మట్టం తక్కువగా ఉన్నందున నీటి మట్టం ఎక్కువగా ఉన్న మధ్య భాగంలో నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలన్నారు.విగ్రహాల వాహనాలు వెళ్లెందుకు రహదారిని పరిశీలించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆర్అండ్‌బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్అండ్‌బి, పోలీసు, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు.



శామీర్‌పేట పెద్ద చెరువును సందర్శించి వినాయక నిమజ్జన ఏర్పాట్ల కోసం పరిశీలించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి, పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధికగుప్తా, మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి, ట్రాఫిక్ ఏసిపి వెంకట్‌రెడ్డి, పలువురు అధికారుల దృశ్యం

రాత్రి పూట కూడ నిమజ్జనం జరుగుతుందని,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని వెలుగు ఉండేలా స్థంభాలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు సరిపడా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో 3క్రేన్లు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తెలుపగా ఈ సారి 4క్రేన్లు పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు దగ్గరికి భక్తులు వెళ్లకుండ బారికేడ్స్ నిర్మించాలని, క్రేన్‌లు పెట్టటానికి స్పాట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్రేన్‌ల దగ్గర డ్రైవర్, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీరు, వైద్య సదుపాయం, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడ ఎలాంటి సంఘటనలు జరగకుండ అధికారులు అందరు తగు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి, శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి, ఆర్అండ్‌బి అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్ ఎఇఇ రాజీవ్‌కుమార్‌సింగ్, విద్యుత్, పోలీసు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది

## భ్రమరాంబమాతకు కుంకుమార్చన



కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

**సదాశివపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
సదాశివపేటలోని శ్రీభ్రమరాంబసమేత మల్లికార్జునస్వామి ఆలయంలో మహిళా భక్తులు శాస్త్రోక్తంగా ఘనంగా పూజలుచేశారు. మొదట పులిమామిడి వీరేశం దంపతులు కుటుంబ సభ్యులు కలిసి బసవరాజుస్వామి వేద మంత్రాలు పఠిస్తుండగా బొజ్జగణపయ్యకు మొదటిపూజలు చేసి మల్లికార్జునస్వామికి పంచామృతాలతో అభిషేకంచేశారు. తరువాత అమ్మవారి అష్టో త్తర శతనామావళి అంజన్న పఠిస్తుండగా మహిళాభక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి విశేషంగా కుంకుమతో అర్చనచేశారు. అర్చన కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సతీమణులు అనురాధపృథ్వీరాజ్, సావిత్రిసంగమేశ్వర్, అరుణవెంకట్రావు, సరళరజనీకాంత్, ఈశ్వరమ్మ శివయ్య, అనురాధశంకర్, మాధవిప్రమోద్, సంగీతశ్రీశైలం, ఎంపల్లి నిర్మలజగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు. చీల మల్లన్న, జగదీశ్వర్, రాములు, మొదలగువారి భజన పాటలతో ప్రాంగణమంతా దద్దరిల్లిపోయింది. మంగళహారతి, తీర్థప్రసాదం అనంతరం భక్తులకు అన్నప్రసాదంవితరణచేశారు. కార్యక్రమం 1983-84 పదవతరగతి పూర్వ విద్యార్థుల మిత్రబృంద పర్యవేక్షణలో జరిగింది.

## బొడ్మట్‌పల్లి వీరభద్రాలయంలో ప్రత్యేక పూజలు



వీరభద్రుని పాటల సీడీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**టేక్మాల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి, వీరభద్రాలయంలో శ్రావణమాస చివరివారాన్ని పురస్కరించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రీభద్రకాళీ సమేత వీరభద్రులకు అర్చన అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బొడ్మట్‌పల్లిలో శ్రీభద్రకాళిసమేత వీరభద్రుడిపై రాసిన వీడియోపాటల సీడీని ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఇందులో ఆలయ కమిటీ చైర్మన్ బస్వరాజ్. సీడీ నిర్మాతలు మహేష్ నర్సింలు (చిల్వర్)లను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు అభినందిస్తూ సన్మానం చేశారు. ఇందులో గ్రామస్థులు వినోద్, సంగమేశ్వర్‌రెడ్డి, రాందాస్, ఈశ్వరప్ప, ఆగమప్ప, శరణప్ప, శ్రీశైలం, ముద్దపురం వీరప్ప, నాగప్ప, గంగయ్య, సంగయ్య, శ్రావన్, నాగరాజు గౌడ్, కిష్టయ్య, బ్రహ్మయ్య, అంజయ్య, శ్రీనివాస్, యాదయ్య, పోచయ్య, నరేంధర్‌లతోపాటు తదితరులు ఉన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్ని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీలో తక్షణ ప్రవేశాలు

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ శాతవాహన విశ్వవిద్యాలయం గాంధీనగర్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీకి ఈనెల 26న తక్షణప్రవేశాలు సిఎస్ఈ, ఈసిఈ, సిఎస్‌సి, ఎఎల్‌లకు తక్షణ ఆడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.తిరుపతిరెడ్డి తెలిపారు. అభ్యర్థులు ఉదయం 11గంటలకు గాంధీనగర్ సమీపంలోగల ఇంజనీరింగ్ కళాశాల మొదటి అంతస్తులో హాజరుకావాలని సూచించారు. ఇప్పటివరకు ఎక్కడా ఆడ్మిషన్ తీసుకోని వారికి అవకాశం ఉంటుందన్నారు. అభ్యర్థులు ఇంటర్ టిసితోసహా అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

## సిపిఎస్ వద్దు-ఓపిఎస్ ముద్దు
### -తహసీల్దార్‌కు టిపియుఎస్ వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న టిపియుఎస్ బాధ్యులు

**మనూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ శనివారం టిపియెఎస్ సంఘం నాయకులు తహసీల్దార్ విష్ణుసాగర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా టిపిఎఎస్ సంఘం నాయకులు రఘు మాట్లాడుతూ సిపిఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు అనే నినాదంతో పోరాటాలు జరుగుతున్నాయని, కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాలను అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన సాగాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న డిఈవో రాధాకిషన్

**చిన్నశంకరంపేట, ఆగస్ట్ 23, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా సులభమైన బోధనా పద్ధతులు అవలంబించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలకేంద్రమైన చిన్నశంకరంపేటలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలుసూచనలు చేశారు. ఉపాధ్యాయులు పుస్తక పరిజ్ఞానంతోపాటు ఆధునిక టెక్నాలజీకి తగ్గట్టుగా విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించేందుకు కృషిచేయాలన్నారు. తరగతిగదులలోకి వెళ్లి ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును పరిశీలించారు. పాఠశాలలోని రికార్డులను తనిఖీచేశారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ వంటి కఠిన సబ్జెక్టులను తేలికగా అర్థమయ్యేలా బోధిస్తే విధ్యార్థులు రాణిస్తారన్నారు. పాఠశాలలో ఉన్న భవితకేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నజీయ సుల్తానా, రోజాలు ఉన్నారు.

# సింగూరు ప్రాజెక్టుకు తగ్గిన వరద
### -ఎత్తిన 4 గేట్లు మూసివేత



సింగూరు ప్రాజెక్టు దృశ్యం

**పుల్‌కల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడంతో ప్రాజెక్టు నుంచి 5గేట్లు ఎత్తి దిగువకు పంపుతున్న నీటిని 4గేట్లు మూసేసి 1గేటు ద్వారా నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 12957 క్యూసెక్కులు ఉండగా అవుట్‌ఫ్లో 9902 క్యూసెక్కులుగా శనివారం నమోదయింది. గత 10 రోజులుగా 5గేట్లు ఎత్తి దిగువకు పంపుతుండగా ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడంతో కేవలం 11 నంబర్ క్రస్ట్‌గేటును 15మీటర్లు ఎత్తి నీటిని దిగువకు పంపుతున్నారు. గేటు ద్వారా 7085 క్యూసెక్కులు, జలవిద్యుత్ కేంద్రంలోని 2 యూనిట్ల ద్వారా 2277 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. హెచ్‌ఎండబ్ల్యుఎస్‌కు 80, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు పంపుతుండగా 390 క్యూసెక్కులు ఆవిరి అయిపోతున్నాయి. ప్రాజెక్టు ఆనకట్టభద్రత సంస్థచేసిన సూచనమేరకు ప్రాజెక్టులో 16టిఎంసిల నీటిని నిల్వ చేస్తున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 523.600 మీటర్లకు 29.917టిఎంసిలు. అయితే ప్రస్తుతం 520.590 మీటర్లకు 16.854టిఎంసిల నీటినిల్వలు ఉన్నాయి. వర్షాకాలం మరో నెలరోజులు ఉండటంతో వరద ప్రభావం వస్తే వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు పంపుతారు.

**వచ్చే యాసంగికి జలాల విడుదల లేనట్లే...**

సింగూరు ప్రాజెక్టు అంతర్భాగంలో ఎడమ వైపు ఆనకట్ట కుంగిపోవడంతో నీటి నిల్వలు అంతంత మాత్రమే చేయనుండటంతో వచ్చే యాసంగి సీజన్‌కు సాగునీరు విడుదల చేసే అవకాశం లేకుండా పోనుందని తెలుస్తోంది. ఉమ్మడిమెదక్, నిజామాబాద్ జిల్లాల ప్రజల తాగునీటి అవసరాల దృష్ట్యా ప్రాజెక్టు కుడి, ఎడమవైపుల మిషన్‌భగీరథ పథకం నీటిశుద్ధి కేంద్రాలు కొనసాగుతున్నాయి. ప్రాజెక్టులోని నిల్వనీరు తాగునీటికి మాత్రమే సరిపోతుండటంతో సాగునీటిని వదిలే అవకాశాలు సన్నగిల్లినట్లు చెప్పవచ్చు. గత రెండు సీజన్లలో కాలువల ఆధునీకరణ పేరుతో చుక్కనీటిని సాగునీరుగా విడుదల చేయకపోగా పనులు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మిగిలిపోయాయి.

## బిఆర్ఎస్‌లోనే ఏటిగడ్డకిష్టాపూర్ మాజీసర్పంచ్



మాజీ మంత్రి హరీష్‌రావుతో మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దామరంచ ప్రతాప్‌రెడ్డి ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు శనివారం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డితోకలిసి హైద్రాబాద్‌లోని హరీష్‌రావు నివాసంలో సమావేశమయ్యారు. సమావేశం అనంతరం మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డిల నాయకత్వలో బిఆర్ఎస్‌పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు. పార్టీ లక్ష్యాలను ముందుకు తీసుకుపోయే దిశగా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషిచేస్తానని తెలిపారు.

## భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి
### -మెదక్ ఆర్డీవో రమాదేవి



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రమాదేవి

**చిన్నశంకరంపేట, ఆగస్ట్ 23, ప్రభాతవార్త:**
భూభారతిలో భాగంగా రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వాటిని తర్వగా పరిష్కరించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. శనివారం మండలకేంద్రమైన చిన్నశంకరంపేటలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో భూభారతిపై సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అన్నిదరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, ఉప తహసీల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ రాజు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్వాడీల గోబ్యాక్ సరికాదు

**రామచంద్రాపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
రాజకీయ లబ్ధికోసం పార్కింగ్ వద్ద జరిగిన చిన్న గొడవను బూచిగా చూపుతూ మార్వాడీలు గో బ్యాక్ అనడం సరికాదని భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుల, శ్రీబాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం అన్నారు. మార్వాడీలను గో బ్యాక్ అనడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. గొడవ జరిగిన సమయంలో తప్పు ఎవరిదో తెలుసుకోకుండా గో బ్యాక్ అంటే ఎలా అని, తప్పును గుర్తించి తప్పుచేసినవారు ఎవరైనా శిక్షించాలని సూచించారు. మార్వాడీలు తెలంగాణ రాష్ట్రాన్ని గౌరవిస్తూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తున్నారని గుర్తు చేశారు.

## డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ కీలకం
### -జెఎన్టియుహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరావు



ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ వెంకటేశ్వరావు

**చౌటకూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ అత్యంత కీలకమని జెఎన్టియుహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లోని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో నెక్స్ట్ జనరేషన్ సైబర్ సెక్యూరిటీ ఇన్నోవేషన్ హబ్‌ను రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాతీయస్థాయిలో సవాళ్లను ఎదుర్కోవాలని సూచించారు. సైబర్‌సెక్యూరిటీ పరిశోధన, నైపుణ్యా భివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు హబ్‌ను సద్వినియోగం చేసుకోవలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ గుగులోత్ నరసింహ మాట్లా డుతూ ఆధునిక సాంకేతిక పరిశోధనలో కళాశాల ముందుందని గుర్తు చేశారు. హబ్ ద్వారా విద్యార్థులు పరిశోధనలతో పాటు స్టార్టప్, నైపుణ్య ఆధారిత అవకాశాల్లో రాణిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సైబర్వాల్ నెట్ సహకారసంస్థ సిఈఓ ప్రసాద్ పాటేపు, వైస్‌ప్రిన్సిపాల్ రాఘు వేందర్‌రావు, హెచ్‌ఓడిలు రజనీస్ జోషి, శ్రీపాద్ శైలజ, శాలిని, సునీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి





ఆదర్శపాఠశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు

**చిన్నశంకరంపేట, ఆగస్ట్ 23, ప్రభాతవార్త:**
విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వాణికుమారి అన్నారు. శనివారం పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో కెప్టెన్, వైస్‌కెప్టెన్, క్రమశిక్షణ తదితరకమిటీలకు విద్యార్థులను ఎంపిక చేశారు. అనంతరం వారితో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించి వారికి బ్యాడ్జిలను అందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశిధర్, పట్టణ జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా నాయక్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు
### -పోచమ్మతల్లి ఆలయంలో భక్తుల సందడి

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
పొలాల అమావాస్య సందర్భంగా శనివారం గజ్వేల్ పట్టణంలోని పోచమ్మ దేవాలయంలో భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారినిదర్శించుకున్నారు. పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల భద్రయ్య, గజ్వేల్‌పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణలు మాట్లాడుతూ అమ్మదయతో రైతులు సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, ఎర్రం ప్రకాష్, నేతి లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలను నేర్పించడం విద్యార్థులకు అవసరం
### -టిఎల్ఎం మేళాతో ఉపాధ్యాయులకు బోధన సులభతరం
### -రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



ప్రదర్శనను సందర్శిస్తున్న బక్కి వెంకటయ్య దృశ్యం

**దుబ్బాక, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, నైపుణ్యాలను నేర్పించడం విద్యార్థులకు చాలా అవసరం అని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండలపరిధిలో పరిషత్ ఉన్నతపాఠశాలలో (ఎఫ్ఎల్ఎన్‌టిఎల్ఎం) మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ (ఎఫ్ఎల్ఎన్‌టిఎల్ఎం) మేళా అనేది విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంలో బోధన అభ్యాసపద్ధతులను మెరుగుపరచడంకోసం నిర్వహించే ఒక గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఉపాధ్యాయులు సృజనాత్మకంగా రూపొందించిన బోధనావస్తువులను(టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్స్) పాఠశాలల్లో బోధన అభ్యాస ప్రక్రియలను మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంలో పిల్లల నైపుణ్యాలను పెంచడం, బోధనలో కొత్త ఆలోచనలను, పద్ధతులను అన్వేషించడానికి చాలా ఉపయోగపడుతుంది అని అన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు గమనించి విద్యార్థులందరికీ సులభంగా అభ్యసించవచ్చుని ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాధికారి దోమకొండ అంజయ్యగౌడ్, మిరుదొడ్డి మండల విద్యాధికారి ప్రవీణ్‌బాబు, అక్బర్‌పేట భూంపల్లి మండల తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజేందర్, చిట్టాపూర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బాలకిషన్, మాజీ ఎంపిటిసి అబ్బుల ఉమారాణి బాలగౌడ్, బిఆర్ఎస్ నాయకులు పాపనిసురేష్, చాకలి రంజిత్, అనిల్, మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల, మండలపరిషత్ ప్రాథమికపాఠశాలల (ఎంపియుపిఎస్) ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నాల్గోసారి ఎన్నికైన మంద పవన్

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
మేడ్చల్ జిల్లా గాజుల రామరాంలో ఈనెల 20 నుంచి 22 వరకు జరిగిన భారత కమ్యూనిస్ట పార్టీ(సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నాల్గోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల శంకర్, కొమ్ముల భాస్కర్‌లు నూతన రాష్ట్ర సమితిలో నూతన రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాల్గోసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం కల్పించిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతనానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడానికి ముందుంటామన్నారు.

## కొనసాగుతున్న నిరాహార దీక్షలు
### -200వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష




రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న గ్రామస్థులు

**గుమ్మడిదల, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
రిలే నిరాహార దీక్షలు యథావిధిగా 200వరోజుకు చేరాయి. గుమ్మడిదల మండలపరిధిలోని నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్యారానగర్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ (ఎం ఎస్ డబ్ల్యూ) పూర్తిగా ఎత్తి వేయాలని నల్లవల్లి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గత 200 రోజుల నుండి సల్లవల్లి గ్రామ ప్రజలకు డంపింగ్ యార్డ్ విషయంలో భయాందోళనకు గురవుతూనే ఉన్నారు. పూర్తిసాయిలో డంపింగ్ యార్డ్ ఎత్తివేస్తేనే తప్ప తమ బతుకులు బాగుపడవని లేదంటే ప్రశ్నార్థకంగా మారిపోతాయని భయాందోళనలో ఉన్నామని గ్రామస్థులు తెలిపారు. 200 రోజులుగా గ్రామాలలో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం నుండి గాని అధికారుల నుండి గాని ఇప్పటివరకు ఇలాంటి స్పష్టమైన హామీ రాలేదని అన్నారు. మా గ్రామ, సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తున్నందున సమస్య మాది అంటూ నల్లవల్లి గ్రామస్థులుగా ఆందోళన చేస్తున్నామని తెలిపారు. ఏగ్రామప్రజలు, రాజకీయ నాయకులు మద్దతు ఇచ్చినా ఇవ్వకపోయినా తాము పోరాడి డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేసేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని గ్రామస్థులు తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన తమ పోరాటం కొనసాగుతుందని గ్రామ సమీపం నుండి డంపింగ్ యార్డ్‌ను తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని జెఎసి నాయకులు, గ్రామస్థులు, మహిళలు తెలిపారు.

## ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న టిపియుఎస్ నాయకులు

**కొల్చారం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించి ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి వర్తింపచేయాలని కోరుతూ టిపియుఎస్ కొల్చారం మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌చారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిపియుఎస్ కొల్చారం మండల అధ్యక్షులు సిద్దు, జిల్లా బాధ్యులు శ్రీధర్‌రెడ్డి, మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల భద్రతని కాలరాస్తున్న సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరారు. ఈ సిపిఎస్ విధానం వలన గత ఇరవై సంవత్సరాలుగా అనేకమంది ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ముప్పై సంవత్సరాల పాటు ప్రభుత్వానికి సేవలందించి ఉద్యోగులకి పెన్షన్ సౌకర్యం తీసివేసి సిపిఎస్ విధానాన్ని అమలుపరచడం చాలాబాధాకరం అన్నారు. ప్రస్తుతం రిటైర్ అవుతున్న సిపిఎస్ ఉద్యోగులకు వృద్ధాప్య పింఛను కంటే తక్కువ పెన్షన్ వస్తుందని ఉద్యోగుల కష్టార్జితాన్ని షేర్ మార్కెట్ పాలుజేసి, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకి పెన్షన్ వసతి తీసేయడాన్ని ఖండిస్తూ, ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ వెంటనే పాతపెన్షన్ విధానాన్ని అమలు పరచాలనికోరారు. కార్యక్రమంలో రాజేశ్వర్, రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని రైతులు అలవర్చుకోవాలి
### -ఎడిఎ దేవ్‌కుమార్



నానోయూరియాపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**చిలిపిచెడ్, ఆగస్ట్ 23, ప్రభాతవార్త:**
వ్యవసాయంలో నూతనంగా వస్తున్నటువంటి ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని రైతులు అలవర్చుకోవాలని అప్పుడే రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గి అధిక పంటల దిగుబడి పెరిగి అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్ అన్నారు. శనివారం సోమక్కపేటగ్రామంలో రైతులకు నానోయూరియా వాడకంపై అవగాహన కల్పించారు. నానోయూరియా ఆధునికసాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడినటువంటి ప్రత్యేక రకమైన ద్రవరూపమైన ఎరువు అన్నారు. దీనివల్ల మొక్కల రంధ్రాల ద్వారా పోషకాలు నేరుగా మొక్కలోకి వెళ్లడంద్వారా పంటలుదిగుబడిపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో రైతులు మోతాదుకు మించి ముఖ్యంగా రసాయన ఎరువులు అయినటువంటి యూరియాను మోతాదుకు మించి వాడడం ద్వారా నేలకాలుష్యంతో పాటుగా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయని, అదేవిధంగా సంప్రదాయ పద్ధతిలో గుళికల రూపంలో వేసినటువంటి ఎరువుల్లో కేవలం 30 నుంచి 40శాతం మాత్రమే పంటతీసుకోవడం జరుగుతుందని అన్నారు. మిగతా ఎరువులు వృథాగాపోయే అవకాశం ఉంటుంది. ఈ నానో టెక్నాలజీ ద్వారా తయారు చేసిన నానోయూరియా విధానంలో పత్ర రంధ్రాల ద్వారా నత్రజని ఎరువులు మొక్కలు 70 నుంచి 80 శాతం సంగ్రహించడం ద్వారా ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగి రైతుకు పంట దిగుబడిలో మంచి ప్రభావం చూపుతోందన్నారు. ముఖ్యంగా రైతుకు అతితక్కువ ఖర్చుతో ఈ ద్రవరూప ఎరువులు వాడడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. సంప్రదాయ యూరియా కంటే చాలాతక్కువ మోతాదులో అవసరం అవుతుంది. కార్యక్రమంలో ఏవో రాజశేఖర్‌గౌడ్, ఎఈఓలు కృష్ణవేణి, అనిత, రైతులు శ్రీనివాస్‌రెడ్డి, మధుయాదవ్, పాండ్యా, ప్రభు, నర్సింగ్, శంకరయ్య, లక్ష్మణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

